మండలస్థాయి ఆట ఆరంభం

రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో 'ఆడుదాం–ఆంధ్రా' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా సచివాలయ స్థాయిలో పోటీలను దిగ్విజయంగా పూర్తి చేసింది. ఇక్కడ ప్రతిభ చూపించిన వారితో మండలస్థాయి పోటీలను బుధవారం నుంచి ప్రారంభించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై పోటీలను ఉత్సాహభరిత వాతావరణంలో ఆరంభించి ఆటగాళ్లను ఉత్సాహ పరిచారు. పోటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.


సోంపేటలో క్రీడాకారులకు అభినందనలు తెలియజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ. చిత్రంలో ఎంపీపీ నిమ్మన దాస్ తదితరులు


టెక్కలి: ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో వాలీబాల్ పోటీలు ప్రారంభిస్తున్న నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి, ఎంపీపీ సరోజనమ్మ


వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లిలో క్రీడాకారులతో వైఎస్సార్‌సీపీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, అధికారులు


ఇచ్ఛాపురం రూరల్: ఇచ్ఛాపురం రాజావారి క్రీడా మైదానంలో బూర్జపాడు–తులసిగాం జట్ల మధ్య మహిళా కబడ్డీ పోటీ


కోటబొమ్మాళి హైస్కూల్ మైదానంలో కబడ్డీ ఆడుతున్న టెక్కలి వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దువ్వాడ వాణి


ఇచ్ఛాపురం: పోటీలను ప్రారంభిస్తున్న సమన్వయకర్త పిరియా సాయిరాజ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి


నందిగాం: క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్


సంతబొమ్మాళి: పోటీలను ప్రారంభిస్తున్న కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, జెడ్పీటీసీ సభ్యుడు పాల వసంతరెడ్డి


కంచిలి: మఖరాంపురంలో పోటీలను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ.


వజ్రపుకొత్తూరు: గోవిందపురంలో తలపడుతున్న వాలీబాల్ క్రీడాకారులు

క్లుప్తంగా

5కే రన్ పోటీలు రేపు

పలాస: మర్రిపాడు నుంచి బొడ్డపాడు మీదుగా నీలావతి వరకు ఈనెల 12వ తేదీన ఉద్దానం ప్రాంత విద్యాభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో 5కే రన్ పోటీలను నిర్వహిస్తున్నట్టు యు.వి.వి.ప్రతినిధులు బి.ఓంకార్, బి.చిన్నారావు, కుత్తుం ప్రకాశరావు తెలిపారు. స్వామీ వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని పరుగు పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. విజేతలకు నగదు బహుమతులు అందజేస్తామని చెప్పారు. ఆసక్తి ఉన్నవారు ముందుగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. పోటీల నిర్వహణ కోసం గ్రీన్ ఆర్మీ తరఫున బోనెల గోపాల్ రూ.5 వేలు, రంగోయి గ్రామానికి చెందిన మల్లా నరసింహమూర్తి రూ.5 వేలు, మల్లేన ఆశోక్ రూ.3 వేలు, నక్క అనిల్ కుమార్, సైని సూర్యనారాయణ, ఆర్.విజయకుమార్ ఆర్థిక సాయం చేశారు.

వైఎస్సార్ ఆసరాపై అవగాహన

మందస: వైఎస్సార్ ఆసరా పథకం నిధులతో మహిళలకు ఆర్థిక భరోసా చేకూరిందని బిన్నళ మదనాపురం సర్పంచ్ మార్పు భవాని, సెర్ప్ ఏపీఎం గొడబ ప్రసాదరావు అన్నారు. బిన్నళ మదనాపురంలో వైఎస్సార్ ఆసరాపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పటికే మూడు విడతలుగా మహిళలకు ఆసరా నిధులు అందజేసినట్టు పేర్కొన్నారు. వీఓఏ జల్లు కరుణశ్రీ, వీవో అధ్యక్షులు డిక్కల చిట్టెమ్మ, దువ్వాడ లింగమ్మ, కర్రి శ్రీదేవి, ఆసరా లబ్ధిదారులు పాల్గొన్నారు.

'వారిని ఎస్టీల జాబితాలో చేర్చవద్దు'

సోంపేట: బెంతు ఒరియాలను ఎస్టీల జాబితాలో చేర్చవద్దని కంచిలి, సోంపేట ఆదివాసీ యూనియన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు తహసీల్దార్ సత్యన్నారాయణకు బుధవారం వినతి పత్రం అందజేశారు. బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చితే తాము నష్టపోతామన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ప్రధాన కార్యదర్శి ఎస్.పురేంద్ర, బి.చైతన్య, ఎం.చంద్రశేఖర్, ప్రసాద్ ఉన్నారు.

సేవలతోనే గుర్తింపు


అప్పారావు దంపతులను సత్కరిస్తున్న డీఎస్పీ నాగేశ్వరరెడ్డి

కాశీబుగ్గ: చేసిన సేవలే గుర్తింపుస్తాయని కాశీబుగ్గ డీఎస్పీ జి.నాగేశ్వరరెడ్డి అన్నారు. కాశీబుగ్గ పోలీసుస్టేషన్‌లో హోంగార్డుగా పని చేసిన కొవ్వూరు అప్పారావు ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనను బుధవారం రాత్రి ఘనంగా సత్కరించి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాశీబుగ్గ టౌన్, రూరల్ సీఐలు నవీన్ కుమార్, శంకరరావు, ఎస్ఐ బాషా, బొడ్డాపు చిన్నారు, పీసీలు శ్రీనివాసరావు, శ్యాం, గిరిధర్, నారాయణ, కోదండరావు పాల్గొన్నారు.

సాయిరాజ్ పరామర్శ


పరామర్శలో సాయిరాజ్ తదితరులు

ఇచ్ఛాపురం రూరల్: తులసిగాం గ్రామ పంచాయతీకి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకురాలు ఆశి సరోజని అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో ఆమె కుటుంబ సభ్యులను వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ బుధవారం పరామర్శించారు. పార్టీ కోసం సరోజని కష్టపడిన తీరును గుర్తు చేసుకున్నారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ దువ్వు వివేకానందరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆశి పురుషోత్తమరెడ్డి, జెట్పీటీసీ మాజీ సభ్యుడు దక్కత సూకయ్యరెడ్డి, సర్పంచ్‌లు నర్తు వరప్రసాద్, ఆశి ధర్మరాజు, ఇసురు తులసీరామ్, రాంపల్లి చిట్టిబాబు, మరడ వలసయ్య, పిట్ట బాలయ్య, బుడ్డ కల్యాణ్ ఉన్నారు.

20న చేపల చెరువుకు వేలం

టెక్కలి: రావివలస ఎండల మల్లికార్జునస్వామి దేవస్థానాన్ని ఆనుకుని ఉన్న సీత పుష్కరిణిలో చేపలను పట్టుకునే హక్కు కోసం ఈ నెల 20న బహిరంగ వేలం నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ సర్లాన సుధాకర్, అధికారులు బుధవారం తెలిపారు. పది రోజుల పాటు చేపలను పట్టుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. ఆసక్తి ఉన్నవారు రూ. ఐదు వేలు ధరావత్తు చెల్లించి వేలంలో పాల్గొనాలన్నారు. మరిన్ని వివరాలకు ఆలయ కమిటీని సంప్రదించాలని కోరారు.

160 మందికి వైద్య పరీక్షలు

ఇచ్ఛాపురం: పట్టణంలోని వీజే ఫంక్షన్‌హాల్లో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జేసీఐ ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో 160 మందికి వైద్య పరీక్షలు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన పట్టణ ఎస్సై కె.గోవిందరావు జేసీఐ చేస్తున్న సేవలను కొని యాడారు. జేసీఐ అధ్యక్ష, కార్యదర్శులు టి.షణ్ముఖరావు, పవన్ కుమార్, సభ్యులు ప్రేమ్‌సాయి, టి.వి. ప్రదీప్, జోన్ కోఆర్డినేటర్ నవీన్‌కుమార్ ఉన్నారు.

ఉద్యానవనంగా ఉద్దానం

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు
- పలు అభివృద్ధి పనులు ప్రారంభం

మందస: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఉద్దాన ప్రాంతాలు ఉద్యానవనాలుగా మారాయని మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. రాంపురం, బహడపల్లి, సరియాపల్లి పంచాయతీల పరిధిలో పలు అభివృద్ధి పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. ఉద్దాన ప్రాంతాన్ని టీడీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, కిడ్నీ సమస్యను పట్టించుకోలేదన్నారు. కనీసం మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేకపోయిందన్నారు. ఉద్దాన ప్రాంతాన్ని పట్టిపీడిస్తున్న కిడ్నీవ్యాధిలో ఎంతో మంది మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం అన్ని విధాలా అండదండలు అందిస్తోందని చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ఉద్దాన ప్రాంతాన్ని ఉద్యానవనంగా మార్చుతున్నారన్నారు. నల్లబొడ్లూరులోని కొండ ప్రాంతాన్ని అభివృద్ధికి వినియోగించమన్నారు. ఇదిలా కొండకు సంబంధించిన భూమిని సంక్షేమానికి అందించిన రైతులకు ఘనంగా సన్మానించారు. ఉద్దాన ఆరాధ్యదైవం ఛండేశ్వరమ్మతల్లి ఆలయంలో మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. తెలగగంగువాడలో బీఆర్ అంబేడ్కర్ విగ్రహం, బస్‌షెల్టర్, ఎస్సీ సామాజిక భవనం, రాంపురంలో సచివాలయం, విలేజ్‌హెల్త్ క్లినిక్, బహడపల్లిలో సచివాలయం, విలేజ్ హెల్త్ కినిక్, ఆర్‌బీకే, రెండు బస్‌షెల్టర్లు, మంచినీటి సరఫరా, డ్రైనేజీలు, బిడిమిలో నిర్మించిన శ్మశానవాటికలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, సర్పంచ్‌లు పొట్టి ధర్మారావు, బొడ్డు శాంతిప్రియ, బత్తిని వెంకటరావు, కాళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, పలాస మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు అగ్గున్న సూర్యారావు, బాలిగాం పీఏసీఎస్ చైర్మన్ సాంర్ధిల్లేశ్వరరావు, పార్టీ జిల్లా కార్యదర్శి దల్లి జానకీరావురెడ్డి, సచివాలయాల కన్వీనర్ చింతాడ గణపతి, సర్పంచ్‌లు బత్తిని తేజేశ్వరరావు, సేనాపతి దివ్య, గుసిరి వెంకటరావు, మాజీ ఎంపీటీసీ మామిడి కృష్ణారావు, యువజన నాయకులు రాపాక శేషగిరి, మడియా రామకృష్ణ ఉన్నారు.


నల్లబొడ్లూరు సభలో మాట్లాడుతున్న మంత్రి అప్పలరాజు

విద్యుత్ సరఫరా నిలిపివేత రేపు

కాశీబుగ్గ: కాశీబుగ్గ పట్టణంలో ఈ నెల 12వ తేదీన విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు పలాస ఈఈ జి.ప్రసాద్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కేటీరోడ్డులో విస్తరణ పనుల్లో భాగంగా ట్రాన్స్‌ఫార్మర్ మార్పుచేసే పనులు చేపడుతున్నట్టు పేర్కొన్నారు. దీంతో ఉదయం పది నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు కేటీరోడ్డులో హరిశంకర్ థియేటర్ నుంచి బి.ఎస్.ఎన్.ఎల్. ఆఫీస్, మహారాణిపేట, న్యూకాలనీ, పోలీసుస్టేషన్ ఏరియా, చేపల మార్కెట్, గాంధీనగర్, గున్నేశ్వరనగర్, రిజిష్టర్ కార్యాలయం రోడ్డు, తిలక్‌నగర్, ఆర్‌కే పోలీసు కాలనీ, ఎల్ఐసీ భవనం వెనుకభాగం ప్రాంతాలకు సరఫరాను నిలిపివేస్తామని.. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ స్థాపనే సీఎం జగన్ లక్ష్యం

ఇచ్ఛాపురం: ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ స్థాపనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. మున్సిపాలిటీలోని తురకవీధి సచివాలయం పరిధిలో మున్సిపల్ ఒడియా ప్రాథమిక పాఠశాల ఆవరణలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రోగులకు మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.రమేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, వార్డు కౌన్సిలర్లు పరపటి మంజులత, సుగ్గు ప్రేమ్ కుమార్, పి.మధుమూర్తి, బి.జగన్, సీహెచ్ జగన్నాయకులు, జి.ప్రదీప్, పట్టణ పార్టీ అధ్యక్షుడు ప్రకాశరావు పట్నాయక్ పాల్గొన్నారు.


మందుల కిట్‌ను అందజేస్తున్న సాయిరాజ్

కోటబొమ్మాళిలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

కోటబొమ్మాళి: కోటబొమ్మాళి 1, 2, సచివాలయాల పరిధిలోని 1, 2, 3 వార్డుల్లో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం బుధవారం జరిగింది. వైఎస్సార్‌సీపీ నాయకురాలు దువ్వాడ హైంధవి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను తెలియజేశారు. నాలుగున్నరేళ్లలో చేకూరిన లబ్ధిని వివరించారు. నిరంతరం ప్రజాసంక్షేమానికి కృషిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడ బాడాన మురళి, వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, సర్పంచ్‌లు కాల్ల సంజీవరావు, సుంకరి జనార్దనరావు, నాయకులు కల్లి విశ్వనాథరెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి గెడ్డవలస నాగభూషణరావు, డీలర్ కృష్ణారావు పాల్గొన్నారు.


సంక్షేమాన్ని వివరిస్తున్న దువ్వాడ హైంధవి

12న నవోదయ మోడల్ పరీక్ష

మందస: హరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 12న నవోదయ మోడల్ పరీక్షను నిర్వహిస్తున్నట్టు యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జగదీష్‌బడిత్య, దాసరి ఈశ్వరరావు చెప్పారు. పలాస, వజ్రపుకొత్తూరు, మందస మండలాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 95053 54793, 94919 26529 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

పునరావాస కేంద్రానికి సాయం

కంచిలి: మండపల్లి గ్రామంలో సీతయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న దివ్యాంగ చిన్నారుల పునరావాస కేంద్రానికి సోంపేట మండలం రుషికుద్ద పాఠశాల ఉపాధ్యాయుడు వడగ శ్రీనివాసరావు, హిమబిందు దంపతులు రూ. 85 వేలు సాయాన్ని ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఫౌండేషన్ నిర్వాహకుడు గుళ్ల రమేష్‌కు బుధవారం అందజేశారు. అలాగే ఇక్కడ ఆశ్రయం పొందుతున్న వారికి భోజనాన్ని సమకూర్చారు. అలాగే ఇచ్ఛాపురం మండలం ధర్మపురం గ్రామ మధుసూదన్ కాలనీ మహిళలు రూ. 11 వేలు, కంచిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, ప్రిన్సిపాల్ పైల రజని కొంత నగదును సమకూర్చారు.

పోలింగ్ కేంద్రాల్లో సదుపాయాల కల్పన

వజ్రపుకొత్తూరు రూరల్/వజ్రపుకొత్తూరు: రానున్న ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల సదుపాయలు కల్పించనున్నట్లు పలాస ఆర్డీవో డాక్టర్ భరత్ నాయక్ అన్నారు. మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సిబ్బందితో కలిసి బుధవారం పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలానికి సంబంధించి 81 పోలింగ్ కేంద్రాలు ఉండగా బుధవారం 43 కేంద్రాలను పరిశీలినట్లు తెలిపారు. ఎన్నికల కేంద్రాల వివరాలు, సౌకర్యాలు పరిశీలించి నివేదికను ఉన్నాతాధికారులకు పంపిస్తామన్నారు. అలాగే అనకాపల్లిలో రేషన్ పంపిణీ వాహనాన్ని, రికార్డులను తనిఖీ చేశారు. అక్కుపల్లిలో చిన్నారుల వ్యాక్సినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. తహసీల్దార్ బి.అప్పలస్వామి, రెవిన్యూ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.


నువ్వలరేవులో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

ఘనంగా విశ్వహిందీ దివాస్

ఇచ్ఛాపురం రూరల్: డొంకూరు ఉన్నత పాఠశాలలో బుధవారం విశ్వ హిందీ దివాస్ కార్యక్రమం జరిగింది. హిందీ భాషోపాధ్యాయులు సీహెచ్ వెంకట రమణ ఆధ్వర్యంలో భరతమాత చిత్రపటానికి పూల మాలలు వేశారు. హిందీ భాష ప్రాధాన్యతను వివరించారు. ప్రధానోపాధ్యాయురాలు జి.సరోజని, సూర్య, నవీన్, లోకేశ్‌కుమార్ పాల్గొన్నారు.

కంచిలి: భిన్నత్వంలో ఏకత్వానికి హిందీభాష చిహ్నమని హిందీ ప్రచారకులు నిరంజన్ కడంగా అన్నారు. విశ్వ హిందీ దివాస్‌ను బూరగాం ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఉపాధ్యాయులు పిల్లి కాంతారావు, విద్యార్థులు పాల్గొన్నారు.


కంచిలి: హిందీ ప్రాజెక్టులను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

కొనసాగిన పింఛన్ల పంపిణీ

వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ ప్రక్రియ బుధవారం కూడా కొనసాగింది. కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులు ఉత్సాహంగా పాల్గొని ప్రజాప్రతినిధులు, అధికారుల నుంచి పింఛన్ మొత్తాన్ని అందుకొని మురిసిపోయారు. కృతజ్ఞతగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకాలు చేశారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


వజ్రపుకొత్తూరు: పెద్దబొడ్డపాడులో సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న లబ్ధిదారులు


మందస: మూలిపాడులో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తూ.. డయాలసిస్ రోగికి రూ.10 వేలు పింఛన్ అందజేస్తున్న నాయకులు


వజ్రపుకొత్తూరు రూరల్: గుళ్లలపాడులో పింఛన్లు అందజేస్తున్న నాయకులు

విశాఖ వెళ్లి.. పింఛన్ అందజేసి..

మందస: రాంపురం పంచాయతీకి చెందిన వృద్ధుడు దున్న పున్నయ్య అనారోగ్యంతో విశాఖలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇతనికి ఈ నెలకు సంబంధించి పింఛన్ మంజూరైంది. గ్రామ వలంటీర్ మర్ల దివ్య బుధవారం ఆస్పత్రికి వెళ్లి పున్నయ్యకు రూ. మూడు వేల పింఛన్ మొత్తాన్ని అందజేసి ఆదర్శంగా నిలిచారు.


పున్నయ్యకు పింఛన్ అందజేస్తున్న వలంటీరు దివ్య

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

టెక్కలి రూరల్: సంతబొమ్మాళి మండలం బోరుభద్ర–డీపీఎస్ రహదారి పాలతలగాం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు గాయపడ్డారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎస్‌బీ కొత్తూరు గ్రామానికి చెందిన నవీన్, శ్రీను బోరుభద్ర నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా.. అదే మార్గంలో వస్తున్న ట్రాక్టర్ వీరి వాహనాన్ని ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. గాయపడిన యువకులను చికిత్స నిమిత్తం శ్రీకాకుళంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. సంబొమ్మాళి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆదివాసీ వికాస్ పరిషత్ నూతన కార్యవర్గం

కంచిలి: ఆలిండియా ఆదివాసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కంచిలి మండల ఆదివాసీ వికాస్ పరిషత్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. స్థానిక మార్కెట్ యార్డులో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సవర జగన్నాయకులు ఆధ్వర్యంలో బుధవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అధ్యక్షుడుగా ఆర్.మోహన్, ఉపాధ్యక్షులుగా బొన్నామళి బొడ్డై, ప్రధాన కార్యదర్శిగా పీతాంబరం శేనాపతి, గౌరవ అధ్యక్షులుగా హరి బందు జన్ని అన్నికయ్యారు. అనంతరం బెంతు ఒరియాలను ఎస్టీల్లో చేర్చవద్దని కోరుతూ తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. సంఘ నాయకులు చైతన్య, పురేంద్ర, డొంబురు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

రెండు పాఠశాలల పునః ప్రారంభానికి అనుమతి

కంచిలి: మండలంలో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో మూసివేసిన రెండు పాఠశాలలను తెరవడానికి ప్రస్తుత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ నుంచి అనుమతి వచ్చినట్టు స్థానికులు తెలిపారు. కొల్లూరు పంచాయతీ పరిధి గుండాం, బొగాబెని పంచాయతీ బొనమాలి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలు గతంలో మూతపడ్డాయి. జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త సాయిరాజ్ కృషితో పాఠశాలల పునః ప్రారంభానికి అనుమతులు లభించాయని ఎంపీపీ పైలదేవదాస్ రెడ్డి తెలిపారు. సర్పంచ్ గొనప సింహాచలం, పంచాయతీ కార్యవర్గ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

ఉత్సాహంగా కళాశాల వార్షికోత్సవం


ముఖ్యఅతిథులను సత్కరిస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని సూర్యతేజ కళాశాల వార్షికోత్సవం బుధవారం ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శలు ఆహుతులను అలరించారు. అనంతరం ముఖ్యఅతిథులుగా హాజరైన డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ యూనివర్శిటీ మాజీ వైస్ చాన్సలర్ కూన రాంజీ, పలాస–కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు, వజ్జ గంగా భవానీలను యాజమాన్య ప్రతినిధులు సత్కరించారు. బీఆర్ఏయూ పాలక మండలి సభ్యురాలు దానేటి పద్మజ, కళాశాల కరస్పాండెంట్ దానేటి కామేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.

బాలల రక్షణ అందరి బాధ్యత

వజ్రపుకొత్తూరు: బాలల రక్షణ అందరి బాధ్యతని బాలల రక్షణ అధికారి ఎం.మల్లేశ్వరరావు అన్నారు. మండల మహిళ సమైఖ్య భవనంలో బుధవారం వెలుగు ఏపీఎం జాంబవతి ఆధ్వర్యంలో భేటీ బచావో..భేటీ పడావో నినాదంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయన్నారు. సమాజంలో జెండర్ వివక్షతను చూపరాదని, బాల్య వివాహాలను అరికట్టాలని అన్నారు. ఎంఎంఎస్ అధ్యక్షురాలు జల్లు ఉషారాణి, సీసీలు ధనలక్ష్మి, ప్రమిల, మంగమ్మ ఉన్నారు.

యువకుడికి తీవ్రగాయాలు

వజ్రపుకొత్తూరు రూరల్/కాశీబుగ్గ: అనంతగిరి పంచాయతీ బెండిగేటు జాతీయ రహదారి ఫ్లైఓవర్ వద్ద బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కాశీబుగ్గ టీవీఎస్ షోరూంకు చెందిన లగేజీ వ్యాన్ శ్రీకాకుళం నుంచి వాహనాలతో వస్తూ స్కూటీని బలంగా ఢీకొట్టడంతో దానిపై ఉన్న రోణంకి తిరుమలరావు అనే యువకుడి తలకు తీవ్రగాయమైంది. క్షతగాత్రుడ్ని 108 వాహనంలో పలాస ప్రభుత్వ సామాజిక ఆస్పత్రికి తరలించారు. వజ్రపుకొత్తూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఆస్పత్రి భవనం పరిశీలన

సోంపేట: సోంపేటలో సుమారు రూ.5 కోట్లుతో నిర్మిస్తున్న సామాజిక ఆస్పత్రి భవనాన్ని ఎంపీపీ నిమ్మన దాస్ బుధవారం పరిశీలించారు. త్వరలో ప్రారంభించేందుకు వీలుగా పనులు చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. సివిల్ డీఈ త్రిమూర్తులు, ఏఈలు నరేంద్ర, సాయి ఉన్నారు.

గ్రామాల్లో 'సామాజిక సమతా సంకల్పం'


టెక్కలిలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సర్పంచ్ గొండేల సుజాత, నాయకులు, సచివాలయ సిబ్బంది

టెక్కలి: విజయవాడలో ఈ నెల 19వ తేదీన జరగనున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహ ఆవిష్కరణలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం పలుచోట్ల సామాజిక సమతా సంకల్పం కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం సంతకాల సేకరణ చేశారు. అంబేద్కర్ స్మృతి వనం ఏర్పాటుకు కృషి చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.